# 8

# దేవుని సర్వత్ర ఉనికి, సర్వజ్ఞత, మరియు సర్వశక్తి

"దేవుని గూఢాంశములను నీవు తెలిసికొనగలవా? సర్వశక్తుడగు దేవునిగూర్చి నీకు పరిపూర్ణ జ్ఞానము కలుగునా? అది ఆకాశ వీధి అంత ఉన్నతమైనది, నీవేమి చేయుదువు? పాతాళముకంటె లోతుగానున్నది, నీవేమి యెరుగుదువు? దాని పరిమాణము భూమికంటె అధికమైనది దాని వెడల్పు సముద్రముకంటె అధికమైనది" (యోబు 11:7-9).

దేవునిపట్ల మనకున్న ఎరుక మన మనస్సులలో అనంతమై నిండుతుంది. మనం ఆ అంశాన్ని ముగించలేం లేక అంతమొందించలేం. పరిమితుడగు మానవ మాత్రునికి దేవుణ్ణి గ్రహించడం కష్టం. ఆయన మనుష్యునినుండి తన్ను తాను దాచుకోవాలని కాదు. దానికి భిన్నంగా, తన్ను ఎరుకపరచుకోవాలని ఆయన తన్ను తాను బయలుపరచు కొన్నాడు. మనం ఆయన్ని గ్రహించడంలో తప్పిపోవడానికి కారణం, తన్ను తాను బయలు పరచుకొనడానికి ఆయన యిష్టపడక పోవడం కాదు, మనం పరిమితులం. మానవునికి తన్ను తాను బయలుపరచుకొనడానికి ఆయన దిగి వచ్చినందున, ఆయన కొంత మేరకు ఎరుగబడగలవాడే. దేవుని ఎరిగియుండడం నిత్యజీవము కలిగియుండటమే (యోహాను 17:3). దేవుని ఎక్కువగా ఎరగడానికి మనం నిరంతర ప్రయత్నం చేయాలి, ఆయన పరిపూర్ణతలను పూర్తిగా గ్రహించడం అసాధ్యం.

Rowland Hill అనే సువార్తికుడు దేవుని ప్రేమను గూర్చి కొంత తన శ్రోతలకు చెప్ప ప్రయత్నించాడట: "గంభీరమైన ఈ చర్చనీయాంశాన్ని నేను అందుకో లేకపోతున్నాను, అయినా, సముద్రంలోని అతి చిన్న చేప కూడా దాని మహా విశాలతపై ఫిర్యాదు చేయలేదు. నా విషయం కూడా అలాటిదే. అత్యల్పమైన నా శక్తులతో అపరి మితమైన అంశంలోనికి నేను దూకగలను కాని, నేను దానిని ఎన్నటికి గ్రహించలేను" ఆశ్చర్యకరమైన తన స్తుతి సమర్పణలో పౌలును కూడా పరికించిన ఫీలింగ్ యిలాటిదే: "ఆహా దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు!" (రోమా 11:33).

దేవునియొక్క అనంతమును గూర్చి మనం పఠించేటప్పుడు మన మనస్సు ఈ తీరులో ఉండాలి. "మన ప్రభువు గొప్పవాడు ఆయన అధిక శక్తిగలవాడు ఆయన జ్ఞానమునకు మితిలేదు" (కీర్తన. 147:5). "అనంతము" అనే పదం పరిమితులులేని భావాన్ని వ్యక్తపరచుతుంది. దేవుని దిక్కుచికి మించినదేదీ లేదు. ఆయన కొలువబడనొల్లని వాడు. ఆయన గొప్పతనానికి హద్దులు ఊహించనొల్లపడదు.

దేవుని సహజ గుణములలో – ప్రేమ, కనికరము, న్యాయములాంటివి – మానవులకు కనీసం దగ్గర పోలిక కన్పిస్తుంది, మిగతావైతే వర్ణనాతీతమై ఉంటాయి. ఆయన భౌతికమైన

సహజ గుణాలలో కొన్నింటికి, మానవ మనస్సులో పోలికలే లేవు, వర్ణించగల మన మాటలు వాటిని సూచించడానికి సరిపోవు. మనం ఉపయోగించిన భాషనే మనం వినియోగించాలి మరియు మనం కనుగొనే ఉదాహరణలను ఉపయోగించినా, అవి చాలనివని అదే సమయంలో జ్ఞాపకం ఉంచుకోవాలి.

## సర్వత్ర ఉనికి

"సర్వత్ర ఉనికి" అని మనం పేరుపెట్టిన సహజగుణాన్ని మొదట గమనించుదాం. ఈ పదం లేఖనాల్లో కన్పించదు, కాని బైబిలు అంతటిలో దేవుడు ప్రతిచోట ఉన్నట్టు బోధించబడింది, ముందుగా భావించబడింది. ప్రత్యక్షతలోని మరేదియు గ్రహించడానికి దీనంతటి కష్టతరమైయింది లేదు. కాలము లేక విశాలమనే భావనలతో ఆయన పరిమితుడై యుండలేదు.

ఉనికియొక్క రెండు ప్రమాణాలున్నట్టు మనకు తెలుసు. అందులో దేవుడు మరియు దేవుడు కానిదంతయు చేర్చబడింది. విశ్వం, దాని భాగాలన్నిటితో, సర్వత్ర ఉనికియందు దేవుడు ఒక (యూనిట్) ప్రమాణము, దూసికొని పోతూ తక్కిన (యూనిట్) ప్రమాణాన్ని నింపుతుంది. దేవుడు ప్రతి చోట ఉన్నాడు. అంటే, ఆయన యొక్క భాగం ప్రతి స్థలంలో ఉందని దాని భావం కాదు. ఏథెన్సులోని అరేయోపగులో పౌలు యిలా ప్రకటించాడు, "ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు" (అపొ. 17:27). ఈ క్షణంలో ఆయన మనకు ఎలాగో భూమియొక్క ఆ వైపున ఉన్న వ్యక్తికి ఆయన అంతే సమీపంగా ఉన్నాడు. ఆయన పని చేయాలనుకున్నా లేక ప్రార్థనకు జవాబు యివ్వదలచు కున్నా, దేవుడు ఒక స్థలంనుండి మరో స్థలానికి కదలిపోనవసరం లేదు. తన సృష్టియందు ఆయన సంపూర్ణంగా నివాసం చేస్తాడు. నీవు దేవునికి ఈ క్షణంలో ఎంత సమీపంగా ఉన్నావో, విశ్వమంతటిలో అంతకంటే నీవు ఎక్కువ సమీపంగా ఉండగల చోటేదీ లేదు. దేవుని వద్దకు వెళ్లడానికి తీర్థయాత్ర అవసరముండదు కాని ఓర్పు, వినయము, విధేయత కావాలి. ఆయనను సమీపించడం అంటే ఆయనవలె రూపొందడం; విపరీతంగా, ఆయనను విసర్జించడమంటే, ఆయన పోలికలో తగ్గిపోవుట.

"దేవుడు పరలోకంలో ఉన్నమాట వాస్తవం కాదా?" అని నీవు అడగవచ్చు. అవును అయితే అక్కడ మాత్రమే కాదు. "యెహోవా సెలవిచ్చిన మాట ఏదనగా – నాకు కనబడకుండ రహస్య స్థలములలో దాగగలవాడెవడైన కలడా? నేను భూమ్యాకాశముల యందంతట నున్నవాడను కానా? యిదే యెహోవా వాక్కు" (యిర్మీయా 23:24). సొలొమోను యిలా అన్నాడు, "ఆకాశ మహాకాశములు సహితము నిన్ను పట్టజాలవు; నేను కట్టించిన యీ మందిరము ఏలాగు పట్టును?" (1 రాజులు 8:27). దేవుడు ఆత్మ గనుక ఏ ఒక్క స్థలానికి ఆయన పరిమితుడై ఉండడని ప్రభువైన యేసుకూడా బోధించారు (యోహాను 4:24). దేవుడు భూమికి బహు దూరుడైన (Being) వ్యక్తియని ఆయన నివాస స్థలం ఆకాశంలో ఎక్కడో ఉంటుందని అనేకులు తలంచారు; కాని దేవుడు ప్రతిచోట ఉన్నవాడై ప్రతి స్థలంలో సమీపింపగలవాడైయున్నాడు. దేవుడు వృత్తమైయుండి, దాని కేంద్రం ప్రతి చోట ఉన్నట్టునూ, దాని వర్తులము యొక్క చుట్టు గీత ఎక్కడా లేదని చెప్పబడింది.

దేవునికిని విశ్వానికిని మధ్యగల సంబంధాన్ని సూచించడానికి రెండు పదాలు ఉపయోగంలోకి వచ్చాయి: "సమీపముననున్న," "దాటియుండు." దేవుడు, విశ్వము అనే

రెండు (యూనిట్లు) ప్రమాణాలు ఉనికిలోనున్న భావనను మనస్సులో ఉంచుకొని (దేవుడు మరియు దేవుడు కానిదంతా), "దాటియుండు" అంటే దేవుడు తక్కిన (యూనిట్) ప్రమాణానికి అధిగమించలేక దాటియున్నాడని, లోకంకంటె అధికుడై దానికి పైగా ఉన్నాడని భావం. ఆయన లోకానికి అతీతుడైయున్నా, లోకంలో ఉంటూ, అందులో వ్యాపించి, ప్రేమతో సమీపించి, అందులో పని చేస్తూ కొనసాగిస్తున్నాడు. దేవుడు లోకంపై దూరమునుండి కార్యం జరిగించాడు. "సమీపంగా ఉండడమంటే యిదే."

సమీపంగా ఉండడం అనేదానిలో దేవుడు కాలంలోను విశాలంలోను నివసించడం అనే భావనకూడా చేర్చబడింది. "మహా ఘనుడు మహోన్నతుడు ... నిత్య నివాసియైన" దేవుని గూర్చి యెషయా మాట్లాడాడు (యెషయా 57:15). "పర్వతములు పుట్టక మునుపు భూమిని లోకమును నీవు పుట్టింపకమునుపు యుగయుగములకు నీవే దేవుడవు" అని కీర్తన లేఖకుడు పలికాడు (కీర్తన. 90:2). సమయానికి సంబంధించి దేవుని అనంతాన్ని గూర్చి యిది తెలియజేస్తుంది. ఆయన నిరంతరముండువాడు! మనకు భూత, వర్తమాన, భవిష్యత్‌గా తెలిసినదానిలో ఆయన నివసిస్తాడు.

## సర్వమునెరుగుట

సర్వత్ర ఉనికికి తోడైయున్న వాస్తవం సర్వమునెరుగుట, దేవుని పరిపూర్ణమైన జ్ఞానము. సర్వత్ర ఉనికియందు సర్వజ్ఞత యిమిడియుంది. దేవుడు ప్రతిచోట హాజరైయున్నాడు, ఆయన హాజరుకానిదెప్పుడు లేదు. ఆయన ఉన్నాడు గనుక, ఎరుగగలిగిన తన శక్తియంతటితో ఉన్నాడు. తన ఎదుట ఉన్న దానిని ఎరుగకుండ పరిపూర్ణమైన ఆయన మనస్సు ఉండలేదు. అంటే, సమస్తం ఎరుగకుండ దేవుని సర్వత్ర ఉనికి ఉండలేదు. కీర్తన. 139లో, సర్వత్ర ఉనికి సర్వజ్ఞత అనే రెండు సహజ గుణాలను భక్తితోకూడిన ఆనందంతో రచయిత వర్ణిస్తున్నాడు. దేవునికి సమస్తం తెలుసు ఎందుకంటే ఆయన అన్నిచోట్ల ఉంటాడని కీర్తన లేఖకుడు తెలుపుతున్నాడు. తన విశ్వమంతటిలో ప్రతిచోటను, నిత్యత్వంలోను ఆయన ఉన్నాడు. ఎవడును దేవుని జ్ఞానంనుండి తప్పించుకునే అవకాశం లేనట్టయితే, ఆయన ప్రసన్నతనుండి తప్పించుకోలేని కారణానే. ఉనికిలోని రెండు యూనిట్లలో ఒకడైయున్న దేవుడు, మరొక యూనిట్ అయిన విశ్వాన్ని గూర్చి పరిపూర్ణ జ్ఞానముగలవాడైయున్నాడు. దీనికి తోడు, దేవుడు తన్ను గూర్చి పరిపూర్ణంగా ఎరిగినవాడైయున్నాడు.

మానవ జ్ఞానమంతా అపరిపూర్ణమయ్యింది. ఏదికూడ మనం సంపూర్ణంగా అర్థం చేసికోలేం, కనీసం బహుగా అలవాటైన దాన్ని సహితం సంపూర్ణంగా అర్థం చేసికోలేము. ఎందుకంటె, అది ఏ మొత్తానికి చెందిందో దాన్ని మనం సంపూర్ణంగా అర్థం చేసికోలేము. గనుక, మన అనుభవం, దేవుని సర్వజ్ఞతను గ్రహించడానికి కొద్దిపాటి సహాయాన్ని మాత్రమే చేస్తుంది. అది మనకు సాధ్యమయ్యే జ్ఞానంలాంటిది కాదు. దేవుని జ్ఞానంతో పోల్చితే మనది కేవలం జ్ఞానహీనతయే. ఎన్నడూ జీవించిన జ్ఞానులందరి జ్ఞానమంతా దేవుని సర్వజ్ఞతకు సాటికాదు. సర్వజ్ఞత అంటే, గతం, ప్రస్తుతం, భవిష్యత్తు అంతా ఏక కాలంలో ఎరుగగలుగుట. "అనాది కాలమునుండి ఈ సంగతులను తెలియపరచిన **ప్రభువు** సెలవిచ్చుచున్నాడు" (అపో. 15:18; KJV) దేవుని జ్ఞానం ఎంతటి విస్తారమైనది! "ప్రభువా నీవు సమస్తమును ఎరిగినవాడవు" అని పేతురన్నాడు (యోహాను 21:17). "ఆయన భూమ్యంతములవరకు

చూచుచున్నాడు, ఆకాశము క్రింది దానినంతటిని తెలిసి కొనుచున్నాడు" అని యోబు అన్నాడు (యోబు 28:24). నక్షత్రాలను గూర్చి మాట్లాడుతూ, "మీ కన్నులు పైకెత్తి చూడుడి వీటిని ఎవడు సృజించెను? వీటి లెక్క చొప్పున వీటి సమూహములను బయలుదేరజేసి వీటన్నిటికిని పేరులుపెట్టి పిలుచువాడే గదా" అని యెషయా బయలుపరచాడు (యెషయా 40:26). దేవుడు విశ్వాన్ని దాని సంపూర్ణతతో ఎరుగును.

మానవుని గూర్చిన సమస్త సంగతులను మన దేవుడెరుగును. ఇంతకుముందు జరిగిన దానిని గూర్చి ఆయన అంతా ఎరగడం మాత్రమే కాదు, మరో మార్గం అనుసరించి నట్లయితే ఏమి జరిగియుండేదో కూడా ఆయనకు తెలుసు. తన తరములో చేయబడిన సూచక క్రియలు తూరు, సీదోనులో చేయబడియుండినట్టయితే, వారు మారుమనస్సు పొందియుందురని ప్రభువైన యేసు అన్నారు (మత్తయి11:21). మనిషిలో ఏమి ఉందో దేవునికి తెలుసు:

> యెహోవా కన్నులు ప్రతి స్థలముమీద నుండును
> చెడ్డవారిని మంచివారిని అవి చూచుచుండును (సామె. 15:3).
>
> మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికి లెక్క యొప్ప చెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది (హెబ్రీ. 4:13).

ఒకానొక సందర్భంలో అపొస్తలులు దేవునికి ప్రార్థించినప్పుడు, "అందరి హృదయము లను ఎరిగినవాడు" అని వారు దేవుని సంబోధించారు (అపొ. 1:24). మన తల వెంట్రుకలన్నియు లెక్కింపబడినట్టును, పిచ్చుకల్లో ప్రతిదీ పడిపోవడం దేవునికి తెలుసునని ప్రభువైన యేసు అభయమిచ్చాడు (మత్తయి 10:29, 30). "మీరు మీ తండ్రిని అడుగక మునుపే మీకు అక్కరగా నున్నవేవో ఆయనకు తెలియును" అనే వాస్తవాన్ని కూడా ఆయన అభయమిచ్చాడు (మత్తయి 6:8). దేవుని జ్ఞానానికి హద్దులు లేవు, అన్నీ చేర్చ బడ్డాయి.

## సర్వశక్తి

అబ్రాహాము తొంబదితొమ్మిది ఏండ్లవాడైనప్పుడు, యెహోవా అతనికి ప్రత్యక్షమై, "నేను సర్వశక్తిగల దేవుడను" అని తెలిపాడు (ఆది. 17:1). ఈ పేరు బలమును, శక్తిని తెలుపుతోంది. ఒక వారసుని దేవుడు అబ్రాహామునకు వాగ్దానం చేసిన తరువాత, ఆ వాగ్దానం విషయమై శారా నవ్విన తదుపరి, దేవుడు అబ్రాహామును యిలా ప్రశ్నించాడు: "యెహోవాకు అసాధ్యమైనది ఏదైన నున్నదా?" (ఆది. 18:14). బైబిలు పేజీలలో చెప్పబడి, యేసుక్రీస్తునందు కన్పించిన దేవునితో పరిచయం గలవారు, ఈ ప్రశ్నకు గట్టిగా "లేదు" అని బదులివ్వాలి! ఆయన సహజ గుణాలలో దేవునియొక్క శక్తి బహుగా విదితమైయుంది. "దేవునికి సమస్తమును సాధ్యమే"నని ప్రభువైన యేసు ప్రకటించారు (మత్తయి 19:26). మరియకు దేవదూత ప్రత్యక్షమై, ప్రభువుయొక్క తల్లియై ఉండడానికి దేవుడు ఆమెను ఏరుకున్నాడని చెప్పాడు, "దేవునికి అసాధ్యమైనదేదియు లేదు" అని అతడు చేర్చాడు (లూకా 1:37).

దేవునియొక్క సర్వశక్తికి అద్భుతాలు రుజువులుగా ఉన్నాయి. షెద్రాక్, మేషక్, అబెద్నెగోలను అగ్ని హాని చేయకుండ ఆయన ఆపగలిగాడు. ఆయన ఎర్ర సముద్రపు నీళ్లను

పాయలుగా చేశాడు, గొడ్డలిని నీళ్లపై తేలజేశాడు, ప్రభువైన యేసు భయంకరమైన తుఫానును నిమ్మళింపజేశాడు, నీటిని రుచిగల ద్రాక్షారసంగా మార్చాడు. శూన్యంలోనుండి పదార్థాన్ని సృజించడంలో అనంతమైన శక్తి ప్రదర్శించబడింది. పైనున్న నక్షత్ర రాసులు ఆయన చేతి పనిని ప్రచురపరచుచున్నవి, ఆకాశాలు ఆయన మహిమను వివరిస్తున్నాయి. "ఆయన శక్తి ప్రకృతిలోను, చరిత్రలోను, విమోచనలోను కన్పిస్తుంది. దేవుని శక్తి యొక్క ప్రదర్శనలలో తన కుడిపార్శ్వమున కూర్చుండ బెట్టుకొని యున్నాడు" (ఎఫెసీ 1:20).

సర్వశక్తిగల సర్వత్ర ఉనికిని, సర్వజ్ఞతకు సన్నిహిత సంబంధం కలిగియుంది. ఆయన అన్ని చోట్ల ఉన్నాడనే వాస్తవం సమస్తాన్ని ఎరగడానికిని ప్రతిచోట కార్యం జరిగించడానికిని ఆయనకు సామర్థ్యం కలుగజేస్తుంది. ఆయన ఈ మహా విశ్వానికి యజమాని, సర్వశక్తుడు, తన విశ్వాన్ని స్వాధీనంలో ఉంచుకుంటాడు. తాను చేయవలసిన దానినంతటిని చేయడానికి ఆయన చాలినవాడైయుంటాడు. ఆయన శక్తి, మానవ చరిత్రలో ఆయన చేసిన దానికంతటికిని మించినదై ఉంటుంది. అతని స్వభావమును, శీలమును పిలుపునిచ్చిన దానికంతటికిని, మరియు ఆయన/తన విశ్వం కోరినదానినంతటిని అది జరిగిస్తుంది.

## మానవ భాషలో దేవుడు వర్ణించబడ్డాడు

ఈ పాఠంలో చెప్పబడినదానికి కొన్ని బైబిలు లేఖన భాగాలు వ్యత్యాసంగా ఉన్నట్టు కన్పిస్తాయి. దేవుడు ప్రతిచోట ఉన్నట్టయితే, మానవుని గూర్చి మాట్లాడినట్టే, ఆయన వస్తున్నట్టు పోతున్నట్టు లేఖనాలు ఎలా మాట్లాడతాయి? ఆయన ఏదెను తోటలో నడిచినట్టును, బాబెలు గోపురము చూడవచ్చినట్టును, ఆయా వ్యక్తులకు ఆయన ప్రత్యక్షమైనట్టును, సీయోనులో కెరూబుల మధ్య నివసించినట్టును మనం చెప్పబడ్డాం. దేవుడు స్థానికుడు కానివాడైయున్నా, ఆయన ప్రత్యక్షతలు స్థానికమైనవని పై ప్రతిపాదనలను మనం వివరింపవచ్చు. విశాలానికి దేవునికిగల సంబంధం ఎక్కువగా విశేష రూపంలోనే పలుకబడిందని మనం గుర్తెరగవలసియుంటుంది. బహుమానమివ్వడానికో లేక శిక్షించడానికో దూరంనుండి దేవుడు వస్తున్నాడని చెప్పడం దేవుని కార్యాలకు మానవ భాషను ఉపయోగించడమే ఔతుంది. అలాటి అలంకారపు శైలికి పండితులు "యంత్రోమార్ఫిజమ్" అని పేరు పెట్టారు, అంటే, దేవుడు మానవాళికి మానవ పలుకులలో తెలియజేసికొనడమని అర్థం.

దేవునికి శరీర భాగాలుండి మానవ కార్యాలు చేస్తున్నట్టు లేఖనాలు మాట్లాడడంలో కూడా యిదే సత్యం ఉంది. ఆయనకు ముఖము, కండ్లు, నాసికారంధ్రాలు, చేతులు, కాళ్లు ఉన్నట్టు చెప్పబడ్డాడు. ఆయన యింపైన సువాసనను ఆఘ్రానించినట్టును, నవ్వినట్టు, పశ్చాత్తాపపడినట్టు, అన్య దేవతలపట్ల అసూయగలవాడైయున్నట్టు చెప్పబడ్డాడు. వీటిని మనం అక్షరార్థంగా అర్థం చేసికోకూడదు. దేవునియొక్క స్వభావము లేక గుణ లక్షణములో ఏదియెలాగున్నా, – దైవికమైన ప్రవర్తనలో మానవ సహజ లక్షణాలకు, కార్యాలకు కొంత పోలిక ఉన్నదానిమీద ఆధారం చేసికొని, రూపకాలంకార పదాలు సూచించాయి. ఈ శైలిని ఉపయోగించిన లేఖకులు అక్షరార్థంగా వాటిని తీసికోలేదు. ఒకవేళ వారు తీసికొనియుంటే, అప్పుడు వారు దేవునికి రెక్కలు ఈకలున్నట్టు మరియు దాని కొమ్మలు వ్యాపించే చెట్టయి ఉన్నట్టు నమ్మియుండాలి, ఎందుకంటె ఈలాటి వర్ణనలతో కూడా వారు ఆయనను గూర్చి పలికారు.

# వాస్తవమైన విశేషము

దేవునియొక్క మితిలేనితనం దేవుని బిడ్డయొక్క సంతృప్తికి, ఆదరణకు మూలమై యుంది. దేవుడు ప్రతి స్థలంలో ఉన్నందున, ఆయన నాలోను నాకు సమీపంగాను ఉన్నాడు. ఆరాధనకు వెళ్లుతున్న ఒక పల్లెవానిని అంతోని కోలిన్స్ అనే ఒక సందేహవాది తన రోజుల్లో ఒకనాడు కలిసికొని, "నీవు సంఘానికి ఎందుకు వెళ్లుతున్నావు?" అని అడిగాడట. "దేవుణ్ణి ఆరాధించడానికి" అనే బదులు వచ్చింది. "నీవు ఆరాధించే దేవుడు గొప్పవాడా లేక అల్పుడా?" అని వ్యంగ్యంగా అడిగాడట. "అయ్యా, ఆకాశమహాకాశాలు పట్టజాలనంత గొప్పవాడు, మరియు నా హృదయంలో నివసింప గలుగునంత చిన్నవాడు" అనే ఎదురు చూడని జవాబు అతనికి వచ్చింది. ఆయనకు విరోధంగా వ్రాసిన పాండిత్య గ్రంథాలన్నిటికంటెను ఆ చిన్న సమాధానం అతని జీవితంమీద ఎంతో ప్రభావాన్ని కనుపరచినట్టు కోలిన్స్ తరువాత అన్నాడు.

దేవుడు నాలో ఉన్నాడు! ప్రతి స్థలంలో నాకు సహాయం చేయడానికి మరియు ప్రతి కష్టంనుండి శత్రువునుండి రక్షించడానికి నాకు సమీపంగా ఉన్నాడు, "... ప్రభువు సమీపముగా ఉన్నాడు. దేనినిగూర్చియు చింతపడకుడి" (ఫిలిప్పీ. 4:5, 6). మనం నిరంతరం మన తండ్రియొక్క కనుదృష్టి క్రింద ఉన్నాం; నిజమైన ప్రాముఖ్యమైన బాంధవ్యం ఆయనతో ఎక్కడనుండైనా అనుభవించవచ్చు.

మనము దేవునికి సమీపంగా జీవించుతున్నట్టయితే, ఆయన గొప్ప జ్ఞానం మన ఆదరణకు మూలమైయుండాలి. ఆయన సమస్తాన్ని ఎరిగినవాడు గనుక, ఆయన నన్ను నా అవసరతను ఎరుగును. నా భారాలు, కష్టాలు, నా సమస్యలు ఆయన ఎరుగు. నా నవ్వు, నా కన్నీళ్లు, నా దుఃఖము, నా సంతోషము, నా వేదన, నా ఆనందము ఆయన ఎరుగు. నేను అడుగక మునుపే నాకు అక్కరగానున్నవేవో ఆయనకు తెలుసు.

దేవుడు సర్వము నెరిగినవాడైనందున, నా అవసరతలను ఆయన తీర్చగలడు. ఆయన సమస్తము చేయగలడు, మరియు తన గొప్ప శక్తిని ఆయన నా పట్ల వినియోగించడానికి యిష్టపడతాడు. ఆయన ప్రార్థనలకు జవాబు యివ్వగలడు, ఇస్తానని కూడా ఆయన మాట యిచ్చియున్నాడు. మన దేవుడు, "మనము అడుగువాటన్నిటి కంటెను ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగలవాడు" (ఎఫెసీ. 3:20).

దేవునియొక్క అనంతము కొందరి ఆదరణకు మూలమైయున్నా, కొందరికి అది భీతికి మూలమైయుంటుంది. దేవుడు ప్రతిచోట ఉన్నాడు, ఆయన సమస్తమునెరుగును, ఆయనకు సర్వశక్తి ఉందనే వాస్తవాలను భక్తిహీనుడు ఆలోచించడానికి యిష్టపడడు. తరములన్నిటను, నరుడు దేవునినుండి తప్పించుకొనజూస్తున్నాడు. అలా జరిగించ ప్రయత్నించే ప్రతి ప్రయత్నం మొదటిలో ఆదాము హవ్వలు తోటలో జరిగించిన తొలి ప్రయత్నం వంటిదై ఉంటుంది (ఆది. 3:8). దేవునినుండి పారిపోవాలని నేడు జరిగే ప్రయత్నం, దేవుని సముఖంనుండి పారిపోడానికి యోనా చేసిన ప్రయత్నంలాటిదై యుంటుంది (యోనా 1:3). నేడు దేవునినుండి తప్పించుకోవాలని ప్రయత్నం చేస్తున్న సంగతిని అనేకులు అంగీకరించరు; కాని అలాటి తత్వం వారికున్నట్టు వారి జీవితాలే రుజువు చేస్తాయి.

ఆయన ఉనికిని సందేహించి గాని, లేదని చెప్పిగాని దేవుని మనం తప్పించుకోలేం. సందేహవాదికి పరిశోధన ప్రధానమైనది, గణిత సంబంధమైన రుజువుతో నిరూపింపబడని దేదియు అతడు నమ్మడు. "దేవుడు ఉన్నాడో లేడో నాకు తెలియదు" అని అతడంటాడు.

ఇతరులు వ్యక్తిగతమైన భోగములమీద ఆనుకుంటారు, తినుము, త్రాగుము, సుఖించుమనేది వారనుసరించే తత్వం. “జీవించడానికి ఒక్క జీవితమే గనుక ఎందుకు అలా చేయ కూడదు?” అని వారడుగుతారు. ఈ పంథాను అనుసరించే కొందరు నీచంగాను, హీనంగాను తయారౌతారు; యితరులు చట్టాన్ని అనుసరించే పౌరులై యుంటారు. దేవుడు లేనివారై, రెండు రకాలవారు భక్తిహీనులే. మన చుట్టునుండు అనేకులు నాస్తికులు కారు, మతస్థులుకారు. సమాజంలో సగటువారై వారు బైబిలు చదువరు, గొప్ప ఆపదలు వచ్చినప్పుడు మాత్రమే ప్రార్థిస్తారు, సంఘానికి ఎప్పుడో ఒకసారి పోతారు. ప్రభువు దినాన్ని వ్యక్తిగతమైన సుఖానికి, వినోద కాలక్షేపానికి వినియోగించుకుంటారు. దేవుడు లేడని నాస్తికులు అంటుంటే, విస్తరించుతున్న అనేకులు ఆయన లేనట్టే మసలు కొంటున్నారు. దేవునినుండి తొలిగిపోవాలని గాని లేక ఆయనను అలక్ష్యం చేయాలని గాని మానవ ప్రయాసలు జరుగుతున్నా, దేవుడు యింకా ఉన్నాడు!

మామూలుగా, లోకం క్రమం తప్పియుంది. మన సమస్యలలో అనేకమైనవాటికి జవాబులు చెప్పలేమని, అవి ప్రతి ఏడాదికి ఎక్కువగా కూడబెడుతున్నాయని భూమిమీద అత్యున్నతమైన జ్ఞానులు అంటున్నారు. ఏదియెలాగున్నా, మన చిన్న పోరాటాలు, తగాదాలనే దుమ్మును అధిగమించి దేవుడున్నాడు.

కీర్తనల రచయిత తన శ్రమలనుండి తప్పించుకొని పోవడానికి ప్రయత్నించాడు.

> ఆహా గువ్వవలె నాకు రెక్కలున్నయెడల నేను ఎగిరిపోయి నెమ్మదిగానుందునే. త్వరపడి దూరముగా పారిపోయి పెనుగాలిని సుడిగాలిని తప్పించుకొని అరణ్యములో నివసించి యుందునే అనుకొంటిని (కీర్తన. 55:6-8).

దావీదుకు రెక్కలే యివ్వబడియున్నట్టయితే, అరణ్యంలోనికి ఎగిరిపోయేవాడేమో కాని, అతడు యింకను సమస్యలను ఎదుర్కొంటూ ఉండేవాడే - మరియు దేవుడు యింకను అక్కడ ఉండేవాడే. అదే దావీదు కీర్తన. 139ని వ్రాస్తూ, దేవునియొక్క మహిమలను కొనియాడి, ఆయన అనంతమైన ఘనతను శతాబ్దాల్లోగుండ ప్రతిధ్వనించుతూ హృదయాలను తాకేలా గానం చేశాడు.